ఇటుక బట్టీలకు చెరువుల మట్టి

- ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి తరలిస్తున్న అక్రమార్కులు
- 'మామూలు'గా తీసుకుంటున్న అధికార యంత్రాంగం


టిప్పర్‌లో తరలిస్తున్న నల్లమట్టి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): చెరువుల్లోని నల్ల మట్టిని నిబంధనలకు విరుద్ధంగా ఇటుకబట్టీలకు తరలిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులుగా పట్టించుకోకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా రాత్రి, పగలూ తేడా లేకుండా దందా కొనసాగిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే దందా కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పలువురు ఫిర్యాదులు చేసినా.. అధికార యంత్రాంగం స్పందించడం లేదు.

ఇదీ పరిస్థితి..

మోపాల్ మండలంలోని నర్సింగ్‌పల్లి, కంజర్, మోపాల్, ముదక్‌పల్లి, సిర్‌పూర్, న్యాల్‌కల్, కులాస్‌పూర్, తదితర గ్రామాల్లో 15 వరకు ఇటుక బట్టీలు ఉన్నాయి. నల్లమట్టిని ప్రతి వేసవిలో చెరువుల్లో నుంచి తరలించి ఏడాదికి సరిపడా నిల్వలు చేసుకుంటారు. అధికార యంత్రాంగం మొత్తం ఎన్నికల హడావుడిలో ఉంటే.. ఇక్కడ వ్యాపారులు యథేచ్ఛగా మట్టి దందాకు తెరలేపారు. ప్రస్తుతం కాల్పోల్, మంచిప్ప చెరువుల నుంచి నల్లమట్టిని తరలిస్తున్నారు. అధికార పార్టీ అండదండలతో కొందరు వ్యాపారులు మూడు, నాలుగు రోజులుగా టిప్పర్ల ద్వారా రవాణా చేస్తున్నారు. ఒక్కో టిప్పర్ కాల్పోల్ చెరువు నుంచి రూ.3,300, మంచిప్ప నుంచి రూ.3,100 వరకు వసూలు చేస్తున్నారు. పెద్ద పెద్ద జేసీబీలతో రాత్రి, పగలు తేడా లేకుండా యథేచ్ఛగా దందా సాగిస్తున్నారు.

టిప్పర్ డ్రైవర్లు అతివేగంగా, నిర్లక్ష్యంగా నడిపిస్తుండటంతో సమీప గ్రామాల ప్రజలు అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినా వారు స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి నల్లమట్టి తరలింపునకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు..

మట్టిని ఇటుకబట్టీలకు తీసుకెళ్లే క్రమంలో టిప్పర్ డ్రైవర్లు వాహనాన్ని అతివేగంగా నిర్లక్ష్యంగా నడిపిస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతాయోనని భయాందోళన చెందుతున్నాం. నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.

–ఇందల్ నాయక్, బైరాపూర్

చర్యలు తీసుకుంటాం..

చెరువుల్లోని నల్లమట్టిని పంట పొలాలకు తరలించేందుకు ఎవరి అనుమతి అవసరం లేదు. ఇటుకబట్టీలకు తరలించడం మాత్రం నిబంధనలకు విరుద్ధం. ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు మాకు ఎలాంటి ఫిర్యాదు రాలేదు. ఒకవేళ అలా జరుగుతున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటాం.

–రామేశ్వర్, తహసీల్దార్, మోపాల్

రిజర్వేషన్లు తొలగించిన చరిత్ర కాంగ్రెస్‌ది

- బీజేపీ అభ్యర్థి, ఎంపీ అర్వింద్ ధర్మపురి


మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్ ధర్మపురి

సుభాష్‌నగర్: యూనివర్సిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు తొలగించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఓట్ల కోసం రిజర్వేషన్ల తొలగింపు దుష్ప్రచారం చేస్తున్నారని బీజేపీ అభ్యర్థి, ఎంపీ అర్వింద్ ధర్మపురి పేర్కొన్నారు. నగరశివారులోని వైస్రాయ్‌గార్డెన్‌లో ఆదివారం మేధావులు, విద్యావంతుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టాన్ని తెచ్చిందని, ఆ చట్టం ద్వారా అనేక మంది హిందువుల ఆస్తులను ముస్లింలు ఆక్రమించుకున్నారని తెలిపారు. హిందువులకు ప్రస్తుత ఎన్నికలు అతి ముఖ్యమైనవని తెలిపారు. ఈ అంశాలను సమాజంలో ప్రజలకు అవగాహన కల్పించాలని, దేశ, ధర్మ రక్షకుడైన నరేంద్ర మోదీని మనమందరం బలపర్చి, మూడోసారి ప్రధానిని చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఐఎంఏ హాల్‌లో అసోసియేషన్ సభ్యులతో ఎంపీ అర్వింద్ సమావేశం నిర్వహించి, మాట్లాడారు. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నాయకులు, మేధావులు లోక భూపతిరెడ్డి, టక్కర్ హన్మంత్‌రెడ్డి, నర్సింహారెడ్డి, కొండా ఆశన్న, రజనీష్, ప్రవంతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'నిజామాబాద్ ఎంపీ సీటు బీఆర్‌ఎస్‌దే'



నిజామాబాద్‌నాగారం: పార్లమెంట్ ఎన్నికల్లో ఖచ్చితంగా నిజామాబాద్ ఎంపీ సీటు బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలోని 44వ డివిజన్‌లో ఆదివారం ఆయన ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు బాధ్యతగా తీసుకొని బాజిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారన్నారు. మేయర్ దండు నీతూకిరణ్, నాయకులు నీలగిరిరాజు, ప్రభాకర్‌రెడ్డి, సుజిత్‌సింగ్‌ఠాకూర్, సత్యప్రకాష్, సుదాంరవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు సంక్షేమ ఫలాలు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో కార్నర్ మీటింగ్స్


నడిపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: రాష్ట్రంలోని పేదలకు కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు అందుతాయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. మండలంలోని మెంట్రాజ్‌పల్లి, నడిపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి ఆయన కార్నర్ మీటింగ్‌లలో పాల్గొని ప్రసంగించారు. ఆగస్టు 15 లోపే రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. ఎంపీ అర్వింద్ నిజామాబాద్ అభివృద్ధికి చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పనిదినాలు పెంచుతామన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. టీపీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు ఆనంద్, ధర్మాగౌడ్, శ్యాంసన్, దేవకరుణ, వాసుబాబు, నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, సాగర్, వెంకటస్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ఆర్మూర్‌టౌన్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ ఉద్యోగులు, టీఎస్టీవోఎస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఫారం–1 సమర్పించి ఓటేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కోసం 408 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 364 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే హోమ్ ఓటింగ్ కోసం 390 మంది దరఖాస్తు చేసుకోగా 374 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రాజాగౌడ్ పర్యవేక్షిస్తున్నారు.

ముప్కాల్ మండల పరిధిలో..

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో ఐదుగురు, నల్లూరులో ముగ్గురు ఓటర్లు ఇంటి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం నుంచి ఇంటింటికి పోలింగ్ సిబ్బంది తిరుగుతూ బ్యాలెట్ పత్రాలతో ఓటింగ్ పూర్తి చేశారు. ఓటింగ్ సందర్భంగా ఏ పార్టీ నాయకులను దగ్గరలోకి అనుమతించలేదు. పీవో, ఏపీవో, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు సాగునీటి తిప్పలు


బైపాస్‌లో బోరు వేస్తున్న రైతు

నిజామాబాద్ రూరల్: వేసవిలో సాగునీటి కోసం రైతుల తిప్పలు పడుతున్నారు. రూరల్ నియోజకవర్గంలోని చెరువుల్లో నీరు అడుగండటంతోపాట భూగర్భజలాలు ఇంకిపోతున్నాయి. ఆయా గ్రామాల్లో గ్రామాభివృద్ధి కమిటీల ద్వారా చెరువులు, వాగుల్లో నుంచి ఇసుకను అక్రమంగా తరలిండంతో భూగర్భ జలాలు తగ్గుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిచ్‌పల్లి మండలం బర్ధిపూర్ గ్రామంలో గుమ్మడి సాయిలు అనే రైతు తనకున్న రెండు ఎకరాల పొలంలో దాదాపు 6 బోర్లు వేశాడు కానీ చుక్కనీరు పడలేదు. ఈక్రమంలో పలువురు రైతులు 800ల ఫీట్ల లోతులో డ్రిలింగ్‌తో రైతులు భగీరథ ప్రయత్నం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం..

నా పొలంలో గతంలో ఏడు బోర్లు వేశాను చుక్కనీరు రాలేదు. వాగుల్లో, చెరువుల్లో మొరం అక్రమ తవ్వకాలు చేపట్టడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రకృతి సంపదను ఇష్టానుసారంగా నాశనం చేయడంతో సకాలంలో వర్షాలు పడక ఇబ్బందులు పడుతున్నాం.

–భగవాన్, రైతు, బర్ధిపూర్

నెహ్రూనగర్‌లో ఇంటింటి ప్రచారం

ఎడపల్లి(బోధన్): నెహ్రూనగర్‌లో కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ..పేదలకు సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ద్వారా అందుతాయని చెప్పారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, మాజీ సర్పంచ్ అమానుల్లా, ఖాజా భేగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు సలీం, ఫెరోజ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

వైభవంగా చౌడమ్మ దేవి కల్యాణోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని సాంపల్లి గ్రామంలో చౌడమ్మదేవి ఆలయ మొదటి వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం చౌడమ్మదేవి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. శ్రీకృష్ణ యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

డిచ్‌పల్లి: మండలంలోని బీబీపూర్‌లోని జగదాంబ, సేవాలాల్ మహరాజ్ ఆలయం 7వ వార్షికోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం నిర్వహించిన వేడుకల్లో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బదావత్ మోహన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సత్కరించారు. బీబీపూర్ అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, టీపీసీసీ డెలిగేట్ చంద్రశేఖర్ గౌడ్, ఆలయ కమిటీ కోశాధికారి లవుడ్య సంజీవ్, సభ్యులు జరుపుల రవి, బదావత్ బలరాం, రాంసింగ్, రవీందర్, నూర్‌సింగ్, సర్కల్, తారాసింగ్, పండరి, సర్దార్, బిక్యా, లింబ్యా తదితరులు పాల్గొన్నారు.



ఏడాదిలోపు చక్కెర కర్మాగారాన్ని ప్రారంభిస్తాం



బోధన్‌రూరల్(బోధన్): ఏడాదిలోపు బోధన్ చక్కెర కర్మాగారాన్ని ప్రారంభించి కార్మిక, కర్షకుల కష్టాలను కడతేరుస్తామని, ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సుదర్శన్ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అమ్దాపూర్, బెల్లాల్ గ్రామాల్లో ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ నాయకులు చెప్పిన మాటలు విని ప్రజలు మోసపోవద్దన్నారు. అమ్దాపూర్‌లోని కొంతమంది బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీలో చేరడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ నేతలు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. అమ్దాపూర్‌లో పోరెడ్డి గంగాధర్ నాయకత్వంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగేశ్వరరావు, నరేందర్ రెడ్డి, పోరెడ్డి గంగాధర్, డీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్ర పల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రమాదంలో పౌర హక్కులు



నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి: దేశంలో గత పదేళ్లుగా పౌర హక్కులు ప్రమాదంలో పడ్డాయని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మువ్వానాగేశ్వర్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పౌరహక్కుల ఉద్యమంలో నాగేశ్వర్‌రావు క్రియాశీలకంగా పనిచేశారన్నారు. పౌర హక్కుల కోసం, దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసం రాజీ లేకుండా పోరాడడమే నాగేశ్వర్‌రావు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. నాయకులు కొంగర శ్రీనివాసరావు, అల్గోట్ రవీందర్, సురేష్, శాంతన్, సుధాకర్, సాయగౌడ్, సంధ్యారాణి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్ల్ మార్క్స్‌కు నివాళి



ఖలీల్‌వాడి: నగరంలో ఆదివారం మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కార్ల్ మార్క్స్ జయంతిని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, నివాళ్లు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సమ సమాజాన్ని నిర్మించడమే కారల్ మార్క్స్‌కు నిజమైన నివాళి అని అన్నారు. నాయకులు వెంకన్న, నరేందర్, సాయగౌడ్, సుధాకర్, మల్లేష్, సంధ్యారాణి, గణేష్, మురళి, కల్పన, మోహన్, విఠల్, సాయిబాబా, జలంధర్, భాస్కరస్వామి, లలిత తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీకి గుణపాఠం చెప్పాలి'

ఖలీల్‌వాడి: కేంద్రంలోని బీజేపీ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందించలేదని, ప్రస్తుత ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ నేతలు ఏఎస్ పోశెట్టి, ఈగ గంగారెడ్డి అన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు. బీఆర్‌ఎస్ ఉద్యమకారులను పట్టించుకోలేదన్నారు. ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం బీజేపీలో చేరారు. వారికి ఎంపీ అర్వింద్ పార్టీ కండువాలు కప్పి, బీజేపీలోకి ఆహ్వానించారు. నాయకులు సురేందర్‌రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్‌రెడ్డి, రాజేందర్, నర్సయ్య, రఘు పాల్గొన్నారు.

అమిత్‌షా సభకు తరలిన నేతలు



సిరికొండ: మండలానికి చెందిన బీజేపీ శ్రేణులు ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభకు తరలివెళ్లారు. పార్టీనేతలు వారిని ప్రత్యేక వాహనాల్లో నగరానికి తరలించారు. రాజేశ్వర్‌రెడ్డి, బాబురావు, తాళ్ల శ్రీనివాస్, మారుతి, నర్సయ్య, కిషన్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ భద్రతపై అవగాహన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని విద్యుత్‌శాఖ డీ3 సెక్షన్‌లో ఆదివారం దుబ్బ పరిధిలోని రైతులకు విద్యుత్ భద్రతపై టౌన్ 2 ఏడీఏ తోట రాజశేఖర్ అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. సిబ్బంది ప్రణయ్, సోమ్లా నాయక్, షేక్ అలీ, లక్ష్మణ్, పఠాన్ రవి పాల్గొన్నారు.

శాకాహార ర్యాలీ

వేల్పూర్: అమీనాపూర్‌లో ఆదివారం ధ్యాన దంపతులు రెడ్డి దశవ్వ, మల్లయ్య ఆధ్వర్యంలో మెగా శాకాహార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి జ్ఞానదాతగా పిరమిడ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ధ్యాన గద్దర్ భూపతి రాజు హాజరై మాట్లాడారు. ధ్యానం వల్ల తన జీవితంలో ఎన్నో మార్పులు వచ్చాయని వివరించారు. బొడ్డు దయానంద్, మామిడి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం..


ఎండలో ఇబ్బందులు పడుతూ క్యూలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగులు

నీడ లేదు.. కుర్చీలు లేవు..

జిల్లా కేంద్రంలోని వెల్‌నెస్ సెంటర్‌లో సరైన సౌకర్యాలు లేక రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెంటర్‌కు వచ్చిన వారికి కూర్చోడానికి కుర్చీలు లేవు. సెంటర్ ఆవరణలో నిల్చుందామన్న నీడ లేదు. అధికారులు స్పందించి సెంటర్ ఆవరణలో నీడ కోసం షెడ్డు నిర్మించి, కుర్చీలను అందుబాటులో ఉంచాలని ఉద్యోగులు కోరుతున్నారు.

–నిజామాబాద్‌నాగారం

ఎంపీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటుతాం

- అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి


మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్‌నాగారం: ఎంపీ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక సీట్లు సాధించి, బీఆర్‌ఎస్ సత్తాచాటుతుందని పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి అన్నారు. నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక ప్రభుత్వమని ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్‌కు, కేంద్రంలో ఉన్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ రోడ్‌షోలకు ఆదరణ వస్తుందన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్‌ను సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. సోమవారం సాయంత్రం 6.30నిమిషాలకు గాంధీ చౌక్, నెహ్రూపార్కు ప్రాంతంలో కేసీఆర్ రోడ్‌షో సమావేశం ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఎంపీ కేఆర్ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణేష్ గుప్తా, జెడ్పీచైర్మన్ విఠల్‌రావు, మాజీఎమ్మెల్సీ వీజీగౌడ్, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బాజిరెడ్డి జగన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్

ఖలీల్‌వాడి: ఎడపల్లి మండలం జానకంపేట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రంలోని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నివాసంలో వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి, కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, జయవర్ధన్ గౌడ్, బాలరాజ్‌గౌడ్, మారుతి గౌడ్, వడ్డెర సంఘం నాయకులు గుంజ పోశెట్టి, జాన్, నర్సయ్య, శ్రీనివాస్, బొంత పోశెట్టి, గౌడ సంఘం నాయకులు, కృష్ణ గౌడ్, సుమన్ గౌడ్, రామా గౌడ్, సాయిబాబా గౌడ్, మధుసూదన్ గౌడ్, యాదేశ్ గౌడ్, చేపూరి గంగా కిషోర్, తాహెర్ తదితరులు ఉన్నారు.

నిజామాబాద్ రూరల్: రూరల్ మండలం కాలూర్ గ్రామానికి చెందిన పలువురు మహిళలు ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే అమలవుతుందన్నారు. నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	70,600	వెండి (కిలో)	84,000
22 క్యారెట్స్	65,120	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	50	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	70	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	20	50
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	25	50
కాకరకాయ	50	70	గోబిపువ్వు	60	80
వంకాయ	30	60	బీట్‌రూట్	25	50
పాలకూర	25	50	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	75	చిక్కుడుకాయ	50	75
క్యాప్సికం	50	80	– సుభాష్‌నగర్		

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)-1.30, 4.30,7.30,10.30
స్క్రీన్-2	బాక్(తెలుగు)-10.40,10.35 మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)-4.45, 7.50, ప్రసన్న వదనం (తెలుగు)-7.30, 10.30
స్క్రీన్-3	బాక్ (తెలుగు) - 1.40, 4.35, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు) - 1.35, 7.45, టిల్లు స్క్వేర్(తెలుగు) - 4.30 బాక్ (తెలుగు) - 10.40
స్క్రీన్-2	ది ఫల్ గై (ఇంగ్లీష్) - 11.00, 1.50, 7.20, 10.10, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3 డీ-తెలుగు)-4.40
స్క్రీన్-3	ప్రసన్నవదనం (తెలుగు) - 1.10,4.15, 10.10, శబరి (తెలుగు)-7.20
స్క్రీన్ -4	బాక్(తెలుగు)-1.10, మంజుమ్మల్‌బాయ్స్ (తెలుగు)- 4.20, 7.35, 10.30
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	బాక్ తెలుగు)
లలితామహల్	వకీల్‌సాబ్(తెలుగు)
విజయ్	ఆ ఒక్కటీ అడక్కు (తెలుగు)